manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 217 | మంగళవారం | 04.02.2025



## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి

- టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

2 లో

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

- తెలంగాణ అభివృద్ధి నిరోధకుడు మోడీ
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- 8 మంది ఎంపీలు ఏం చేస్తున్నారు..?
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం

3 లో





2 లో

### జనగామ బీజేపీ రథసారథిగా సౌడ రమేశ్

### ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



4 లో



General News



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి

- ప్రభుత్వ పథకాల్లో అర్హులైన వారికి ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రెస్‌క్లబ్‌కు నిర్మాణానికి స్థలం కేటాయించాలి
- టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలపై కమిటీ సభ్యులు కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో దాదాపు 200 మంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారని, వీరంతా పేద, మధ్యతరగతికి చెందిన వారేనని పేర్కొన్నారు. జర్నలిజం మీద ఉన్న మక్కువతో ఈ వృత్తిలోకి వచ్చి ఎన్నో కష్ట నష్టాలకోర్చి నిత్యం విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల్లో చాలా మందికి సొంత ఇండ్లులేక అద్దె గృహాల్లో ఉంటున్నారని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులపై ప్రతి జర్నలిస్టులు మొదటి ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ రిజ్వాన్ బాషా సైతం సానుకూలంగా స్పందించినట్టు నరేందర్ తెలిపారు. జిల్లా కేంద్రమైన జనగామలో ఇప్పటి వరకు జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ లేదని విచారకరం అన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. అప్పటి



వరకు కలెక్టరేట్ లోని ఏదైనా ఖాళీగా ఉన్న గదిని ప్రెస్ క్లబ్ కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యాటన సందర్భంగా రెండు పార్టీల ఘర్షణలో గాయపడిన టీవీ 9 జర్నలిస్ట్ ఉపేందర్ విషయాన్ని కలెక్టర్‌కు విరించడంతో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిచర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్, చెల్లోజు నవీన్ చారి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషాతో పాటు జనగామ డీపీఆర్వో శ్రీనివాస్ రావు టీఎస్‌జేయూ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిని శాలువాలతో సత్కరించారు.



టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌ను సన్మానిస్తున్న డీపీఆర్వో శ్రీనివాస్ రావు

# జనగామ జిల్లా బీజేపీ రథసారథిగా సౌడ రమేశ్

- దళిత సామాజికవర్గానికి పెద్దపీట వేసిన కాషాదళం
- హర్షం వ్యక్తం చేస్తున్న దళిత మోర్చా నాయకులు



**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సౌడ రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీ నారాయణ ఆదేశాలతో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1979 మే 12న జనగామలో జన్మించిన రమేశ్ విద్యాభ్యాసం అంతా జనగామలోనే సాగింది. విద్యార్థి దశలో ఏబీవీపీ డీగ్రీ కాలేజీ అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. ఆ తర్వాత బీజేపీలోకి ప్రత్యేక్ష రాజాకీయాల్లో వచ్చిన ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు సార్లు జిల్లా కార్యదర్శిగా, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇక జనగామ జిల్లా ఏర్పడ్డాక రెండు సార్లు అసెంబ్లీ కన్వీనర్‌గా పనిచేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ రమేశ్‌కు జనగామ జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పటించింది. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి జిల్లా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని రమేశ్ పేర్కొన్నారు. కాగా, బీజేపీలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన సౌడ రమేశ్‌కు జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వడంపై పలువురు దళిత సంఘాల ప్రతినిధులు, దళిత మోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

- రూ.15 లక్షల ఆస్తి నష్టం
- బాధితులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్ ఘన్‌పూర్, మన చౌరాస్తా :** గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన ఘటనే స్టేషన్‌ఘన్‌పూర్‌మండలం ఇప్పగూడెంలో జరిగింది. సోమవారం జరిగిన ఈ ఘటన వివరాలు బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తొడెంగుల కృష్ణమూర్తి, తొడెంగుల ఐలయ్య, తొడెంగుల మల్లయ్య కుటుంబ సభ్యులు ఒకే ఇంట్లో మూడు విభాగాలు నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం ఎప్పటిలాగే ఇండ్లకు తాళాలు వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో మధ్య పోర్షన్‌లో ఉన్న కృష్ణమూర్తి ఇంట్లో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. అది గమనించిన పక్క పోర్షన్ ఐలయ్య ఇంట్లో ఉంటున్న తల్లి కొమురమ్మ కేకలు వేసింది. దీంతో ఆమెను స్థానికులు బయటకు తీసుకెళ్లారు. అప్పటికే మంటలు ఎక్కువై సిలిండర్ పేలింది. దీంతో పక్కన ఉన్న ఇండ్లకు కూడా మంటలు వ్యాపించి పూర్తి దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.15 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు రూ.5 వేల సాయం అందించారు. వారికి ఆశ్రయం కల్పించాలని ఆర్డీవోను కోరారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు కాలిపోయిన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబాలకు రూ.5 వేల నగదు, 50 కిలోల బియ్యం అందించారు.

Local News



# బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

- తెలంగాణ అభివృద్ధి నిరోధకుడు మోడీ
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, నరేంద్ర మోడీ తెలంగాణ అభివృద్ధి నిరోధకుడని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటునే అవమానించి నేడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకరించకుండా రాష్ట్రంపై బీజేపీ సవతి తల్లీ ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా కూడా బడ్జెట్ కేటాయింపుల్లో ఎలాంటి కేటాయింపులు తేలేకపోయారని అన్నారు. 10 సంవత్సరాలుగా చూసుకుంటే బీజేపీ తెలంగాణ చేసింది ఏమీ లేదన్నారు. అనేక విధాలుగా పలుమార్లు తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని అన్నారు. బీజేపీ పరిపాలనలో తెలంగాణకు అనేక విధాలుగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఏర్పాటు కోసం అనేకసార్లు ఉద్యమించినా దానిని పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత మనకు రావాల్సిన వాటాలు, నిధులు రావడం లేదన్నారు. తెలంగాణ ప్రజల పోరాటాలను గౌరవించి, అమరుల త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏనాడూ తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్..' అని బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదా, తెలంగాణలో ఉన్నది మనుషులు కాదా అని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్ కూడా కాకుండా దొడ్డి దారిన కేంద్ర ఆర్థిక మంత్రి అయిన ఆమెకు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు ఎలా తెలుస్తాయని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తెలంగాణ బీజేపీ ఎంపీలు నరేంద్ర మోడీ దగ్గర మోకరిల్లకుండా తెలంగాణ అభివృద్ధికి నిధులు తీసుకురావాలని, లేకపోతే వెంటనే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, గ్రంథాల సంస్థ జిల్లా అధ్యక్షుడు మారుజోడు రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ రాజమౌళి, అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీఏ క్యాలెండర్ ఆవిష్కరణ




**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ డయాగ్నోస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జనగామ డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్ రావు ఆవిష్కరించారు. సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో టీడీఏ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ల్యాబ్స్ నిర్వాహకులకు తప్పనిసరిగా పరిమిషన్ ఉండాలని, ప్రతి ఒక్కరికి ఎంఎల్‌టీ సర్టిఫికెట్ ఉండాలన్నారు. డేట్ దాటిపోతే వెంటనే రిన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్లు సమాజ సేవ కార్యక్రమంలో ముందు ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రమేష్, జిల్లా కోశాధికారి పి.సిద్దులు, ఉపాధ్యక్షులు వి. మురళి, రఘు, సలహాదరులు ఎల్లేష్, మురళికృష్ణ, ఉపేందర్, శ్రీనివాస్, ఉదయ్, గణేష్, రాకేశ్ పాల్గొన్నారు.



## టీవీ 9 జర్నలిస్టుకు టీఎస్‌జేయూనేతల పరామర్శ

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ మండలం ఎర్రకుంట తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనను కవరేజీకి వెళ్లి అక్కడ జరిగిన ఘర్షణలో గాయపడిన టీవీ 9 జర్నలిస్ట్ కాసాని ఉపేందర్‌ను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్‌తో పాటు కమిటీ బాధ్యులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయనపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా దాడికి పాల్పడిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గుడికందుల కృష్ణ, గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్, చెల్లోజు నవీన్ చారి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజేందర్ రెడ్డికి పరామర్శ

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి నానమ్మ అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని తెలుసుకుని సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజానర్సు, సిద్దిపేట పట్టణ కౌన్సిలర్లూ వంగ తిరుమల్ రెడ్డి, సద్ది నాగరాజు రెడ్డి, కాలకుంట మల్లికార్జున్, ఎడ్ల సోమిరెడ్డి తదితరులు రాజేందర్‌రెడ్డి స్వగ్రామమైన కిష్టంపేటలో ఆయనను పరామర్శించారు.



## కవయిత్రి లావణ్యకు సన్మానం

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** శ్రీకాకుళం జిల్లాలో గార మండలం సాలిహుండాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీర వసంతేశ్వరస్వామి దేవస్థానం శ్వేతగిరి వేణుగోపాలపురంలో శ్రీ వీర వసంతేశ్వర మహిమా గాన కవి సమ్మేళనంలో జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ కవయిత్రి బుదారపు లావణ్య పాల్గొని కవితా పాట గానం చేశారు. సోమవారం జరిగిన ఈ సమ్మేళనంలో మహేంద్రాడ రవికుమార్ శర్మ చేతుల ఆమె సత్కారం అందుకున్నారు. ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన కార్యక్రమా అధ్యక్షులు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటికి, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మోటూరి నారాయణరావుకు లావణ్య ధన్యవాదాలు తెలిపారు.



## ప్రతిభ చాటిన బచ్చన్నపేట విద్యార్థులు

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** మెట్‌పల్లి పట్టణంలో భరత ముని జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మీనాక్షి నృత్య కళానిలయం వారి ఆధ్వర్యంలో 200 మందికి పైగా చిన్నారులతో పేరని నృత్యోత్సవాన్ని నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు పాల్గొని నృత్యాన్ని ప్రదర్శించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమ నిర్వాహకురాలు శ్రీవాణిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట నుంచి పోచంపల్లి రష్మిక, వేముల హరిణి, వేముల అక్షర, ఇజ్జగిరి దీక్షిత, రేణికుంట స్నిగ్ధ, రేణికుంట శ్రేష్ట, రేగొండ సాహితి, ఎక్కలదేవి కాత్యాయిని, ఎక్కలదేవి వర్చస్వని, కుడికల అక్షిత, దొంతుల అనన్య, గిద్దల జోస్నా, మలిపెద్ది భవిష్ణవి, మేడి అక్షయ, అకుబత్తిని వైష్ణవి, మునిగంటి నిత్యశ్రీ, అలుబోజు స్నేహిత, ఎం.సహస్ర, ఆర్ భవ్య శ్రీ, కురెల్ల కృతిక రెడ్డి, పోతుల మనోజ్ఞ, గొడుగు సిరిచందన, పదరాజు ప్రవస్తి, దొంతుల హరిణి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు అశోక్ కుమార్, ప్రముఖ భరతనాట్య కళాకారుడు రతన్ కుమార్, సుప్రీం కోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్, నాయకులు కూన గోవర్ధన్, మారుతి, కుతుబుద్దీన్, నరేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

**జనగామ, మన చౌరాస్తా :** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10న మొదటి దశ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమ నిర్వహణపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంవత్సరంలో ఆరు నెలలకోసారి రెండు సార్లు ఈ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 10న చేపట్టే ఈ కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రను అందిస్తామని, ఈ మాత్ర నులి పురుగుల సంక్రమణను నియంత్రించుటలో సహాయపడుతుందని, జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో



19 ఏళ్ల వయసు గల పిల్లలందరికీ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి విద్యాసంస్థల్లో అత్యవసర ప్రతి స్పందన బృందం (Emergency Response Team) కింద ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నులి పురుగుల సంక్రమణ, నిర్మూలన పట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే సరిపడా ఔషధ గుళికలు అందుబాటులో ఉండేలా సరిచూసుకోవాలన్నారు. మండలాల స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, సీడీపీఓలు, పంచాయతీ కార్యదర్శులచే సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, అలాగే మున్సిపాలిటీలో సూపర్ వైజర్లు, మెప్మా ఆర్పీలతో సంయుక్తంగా సమావేశాలను నిర్వహించి ఈ కార్యక్రమంపై తెలియజేయాలని వివరించారు. అదే విధంగా 10న అన్ని మండలాల్లోని పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారిని, మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, పీఓ సీహెచ్ఐ స్వర్ణకుమారి, పీఓ ఎన్టీఈ పీ భాస్కర్, డా. శ్యాం కుమార్, ఆర్బీఎస్‌కే నోడల్ అధికారి శ్రీవాణి, సీహెచ్ఓ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కొడకండ్ల, మన చౌరాస్తా :** కొడకండ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ యశస్విని రెడ్డి ప్రజాసంక్షేమాన్ని ముందుంచుకొని పనిచేస్తున్న నాయకురాలని, పాలనలో పారదర్శకత, నియోజకవర్గ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి ఎనలేనిదని అని కొనియాడారు.



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. తనను అభిమానించి ఆశీర్వదించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రామచంద్ర జన్మదినం

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ లింగంపల్లి రామచంద్ర జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన ఈ కార్కక్రమంలో రామచంద్రామృతం అభినందన సంచిక ఆవిష్కరణ నేపథ్యంలో జనగామ జిల్లా కవులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ కవి, వ్యాఖ్యాత, తేజ ఆర్ట్స్ క్రియేషన్స్ ఫౌండర్ పొరెడ్డి రంగయ్య నిర్వహణ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి చేతుల మీదుగా లింగంపల్లి రామచంద్ర సమక్షంలో జనగామ కవులను సత్కరించారు. పాల్గొని సన్మానం పొందినవారిలో కవులు కొలిపాక బాలయ్య, ఉప్పలోజు బ్రహ్మాచారి, సాంబరాజు యాదగిరి, లగిశెట్టి ప్రభాకర్, పానుగంటి రామమూర్తి, జి.కృష్ణ, పొట్టబత్తిని భాస్కర్, నక్క సురేష్, మసురం రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, చిలుమోజు సాయికిరణ్, మ్యానపు భుజేందర్, అంకాల సోమయ్య, చింత ప్రసాద్, జోగు సుదర్శన్, కనకయ్య, కె.కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.




WANTED
విలేకరులు కావలెను
'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.


సెల్ : 9676400812



# అబ్బో.. నభా..!

ఇండస్ట్రీలో ఎంతో మంది క్రేజీ భామలు కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. వారిలో ఈ వయ్యారి భామ ఒకరు. చేసింది తక్కువ సినిమాలే కానీ క్రేజ్ మాత్రం మామూలుగా రాలేదు. నన్నుదోచుకుందువటే సినిమాతో పరిచయం అయ్యింది నభా నటేష్. 2018లో వచ్చిన నన్నుదోచుకుందువటే  సినిమా కంటే ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార. ఇక పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైందీ ముద్దుగుమ్మ. ఇస్మార్ట్ శంకర్ తన అందం నటనతో ఆకట్టుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో తన గ్లామర్ తో కట్టిపడేసింది నాభా. ఆ తర్వాత తెలుగులో కొన్ని సినిమాల్లో కనిపించింది. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నటా నటేష్ అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. కానీ నభా నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ఆకట్టుకోలేకపోయాయి. అదే సమయంలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడు తిరిగి కోలుకొని సినిమాలు చేయాలని చూస్తుంది. మొన్నామధ్య చేసిన డార్లింగ్ సినిమా నిరాశపరిచింది. ప్రస్తుతం నిఖిల్ తో ఓ సినిమా చేస్తుంది. ఆ సినిమా తప్పా న నభా చేతిలో కొత్త సినిమా లేదు. కానీ సోషల్ మీడియాలో తన వయ్యారాలతో దర్శక నిర్మాతలకు గాలులు వేస్తుంది ఈ చిన్నది. ఈ అమ్మడి గ్లామరస్ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.